తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

బుధవారం

08 మే 2024

పేజీలు : 08

Follow :




## కాంగ్రెస్ రైతుల సంక్షేమానికి

# కట్టుబడి ఉంది..!



### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

దేశానికి అన్నం పెట్టే రైతన్నల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు మహబూబ్ నగర్ మార్కెట్‌లో తడిచిన వరి ధాన్యాన్ని ఆయన మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌తో కలిసి పరిశీలించి, రైతులతో, అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాత్రి కురిసిన అకాల వర్షానికి ధాన్యంపై తార్పాల్ కప్పినప్పటికి ఆరు బయట ఆరబోసిన కొద్ది పాటి వరి ధాన్యం తడిసిందని ఆయన చెప్పారు. తడిసిన ధాన్యాన్ని కూడా అదే మినిమం సపోర్ట్ ప్రైస్ తోనా కొనేవిధంగా మార్కెట్ సెక్రటరీ మరియు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తో మాట్లాడడం జరిగిందని ఆయన చెప్పారు. మిగిలిన ధాన్యాన్ని మొత్తం కొనాలని కెసిపి సెంటర్ల ద్వారా కూడా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎండాకాలం అనే అలసత్వం ఉండకూడదని అటు అధికారులు కానీ, ఇటు రైతులు కానీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మార్కెట్ లో నిత్యం జరుగుతున్న క్రయ, విక్రయాల మీద దృష్టి సారిస్తున్నామని, అటు రైతు లు మరియు రైస్ మిల్లర్స్ ఎవ్వరూ నష్టపోకుండా తగు విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు 23 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనడం జరిగిందని, ఇంకా వారం రోజుల సమయంలో పూర్తి స్థాయిలో ధాన్యాన్ని కొనడం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు . గతంలో ఎన్నడూ లేని విధంగా మన మహబూబ్ నగర్ మార్కెట్ ద్వారా రికార్డ్ స్థాయిలో ధాన్యం క్రయ, విక్రయాలు జరిగినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ కృష్ణయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలా..

# విధ్వంసం కావాలా..!

### బిఆర్ఎస్ కరీంనగర్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

- **బిఆర్ఎస్ మీటింగ్ వాయిదా**
- **మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**



**కోహెడ మే 07 (జనం సాక్షి):**

వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల కోహెడలో మంగళ వారం జరిగే బిఆర్ఎస్ కార్నర్ మీటి ంగ్ వాయిదా వేసినట్లు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భ ంగా కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపి వినోద్ కుమార్ మాట్లా డుతూ వాతావరణం కారణంగా మీ టింగ్ వాయిదా వేశామని త్వరలోనే తదుపరి కార్యక్రమం వివరాలు తె లిపి తేదిని ప్రకటిస్తామని ఆయన అన్నారు. అలాగే వినోద్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి కావాలా విధ్వంసం కావాలా అని ప్రశ్నించారు. ప్రస్తుతం కరెంట్ లేకపోవడం వల్ల పాత రోజులు గుర్తు కు వస్తున్నాయని ఆయన అన్నారు. పాత రోజుల్లో ఉన్న వాతావరణం తిరిగి రావాలంటే బిఆర్ఎస్‌కు ఓటు వేసి ఎంపిగా గెలిపించాలని అన్నా రు. బిజెపి దేవుణ్ణి రాజకీయాలతో ముడిపెట్టడం సరి కాదని అన్నారు. రాముని పేరు చెప్పి బండి సంజయ్ రాజకీయం చేయడం చాలా దుర్మార్గ మని అన్నారు. ఐటీ ఈ స్కిల్ కౌంట ర్‌లు పెట్టించి యువతకు మార్గద ర్శనం చూపించి వారిని నైపుణ్యం ఉండేల చేస్తానని వినోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, టెస్కా బ్ చైర్మన్ కొందూరి రవీందర్ రా వు, పాక్స్ చైర్మన్ దేవేందర్ రావు పార్టీ మండల అధ్యక్షులు నరేందర్, నాయకులు కొక్కుల సురేష్, లక్ష్మణ్, ఆవుల మహేందర్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యద ర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పార్టీలకు అతీతంగా

## అరుణమ్మను గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే భరత సింహారెడ్డి

**మాగనూరు మే 07 (జనం సాక్షి):**

పార్టీలకు అతీతంగా వెనుకబడిన పాలమూరు ప్రగతి కోసం బిజెపి అభ్యర్థి డి.కే.అరుణమ్మను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే డికే. భరత సింహారేడ్డి కోరారు. మంగళవారం నాయకులు కార్యకర్తలు మండలంలోని బైరంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం అభివృద్ధి కొరకు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు విద్యాసాగర్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు జయనంద్ రెడ్డి, నాయకులు కమల కాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదాయం ఎక్కడికి

# పోతోంది..!



- **అభివృద్ధి ఎందుకు చేయడం లేదు**
- **హుండీ లెక్కింపును అడ్డుకున్న భక్తులు**
- **తహశీల్దార్ హామీతో శాంతించిన భక్తులు**

**కృష్ణ మే 07 (జనం సాక్షి):**

కృష్ణ మండలం గుడెబల్లూర గ్రామంలో స్వయంభూ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదాయం పుష్కలంగా ఉన్నా అధికారులు అభివృద్ధి చేపట్టడం లేదని శ్రీవారి సేవకులు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం అధికారులు ఆలయం హుండీ లెక్కింపుకు రావడంతో భక్తులు అడ్డగించారు. అంతేకాకుండా ఆదాయం ఎక్కడికి పోతోందని ఆలయాన్ని అభివృద్ధి ఎందుకు చేయడంలేదని నిలదీశారు. ఆలయ శిఖరంతో పాటు ఇతర ఆలయ అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చి పట్టించు కోవడం లేదని మండిపడ్డారు. విషయం తెలుసుకున్న కృష్ణ తహసీల్దార్ దయాకర్ రెడ్డి వచ్చి గ్రామస్థులకు భక్తులకు నచ్చ చెప్పడంతో..శాంతించారు. అలాగే దేవాలయ కార్యనిర్వాహన అధికారి జోషి శ్యామ్, ఇన్స్పెక్టర్ ఎలక్షన్ కోడ్ తరువాత దేవాలయం పనులు ప్రారంభం చేసిన తరువాతనే హుండీ లెక్కింపు చేపట్టాలని తహసీల్దార్ అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## గెలుపునకు ఇంటింటి ప్రచారం

**శ్రీరంగాపూర్ మే 7 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండలం వివిధ కంబోలాపూర్ తాటిపాముల నాగసానిపల్లి గ్రామాలలో టిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కొరకు టిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అధికారంలోకి వచ్చి తప్పుడు వాగ్దానాలతో మళ్ళీ గెలవాలని చూస్తుందని టిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. గత తొమ్మిది ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర కేసీఆర్‌తోనే సాధ్యం కావడం రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీముబారక్ పింఛన్లు పెంపు టిఆర్ఎస్‌తోనే సాధ్యమైంది. కావున మళ్లీ సారే రావాలి కారు గెలవాలి అని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ గౌడ నాయక్, పి సుదర్శన్ రెడ్డి, ఎద్దుల రాజ వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యం యాదవ్, గొల్ల వాళ్ళ అంజనేయులు తదితరులు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.



## బిజ్వారంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం చేసిన వై. శ్రీనివాస్ రెడ్డి

**మల్దకల్ మే 7 (జనం సాక్షి)**

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే,మాట తప్పని కాంగ్రెస్ వల్లే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై. శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బాలనగర్ కాలనీలో వై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకు పాలించిన టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని, 6 గ్యారెంటిల్లో ఐదు పథకాలు ఇప్పటికే ప్రజలకు అందించిందని, మాట తప్పని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నాగర్ కర్నూల్ ఎంపీగా మల్లు రవిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి సత్యారెడ్డి, సిడి ఆర్గనైజర్ బి.కృష్ణ, రాగిమన్ కృష్ణారెడ్డి, కొంకల గోకరన్న, కమ్మరి బ్రహ్మయ్య, ఉప్పరి శీను, నాగరాజ్, తెలుగు కృష్ణమూర్తి, ఆటో తిమ్మప్ప,మెకానిక్ గోవిందు, దాసన్న, పెద్దింటి రాజు కుమార్,వడ్డే గోపాల్, మచ్చ చందు, అంజి, మల్లీ, తిమ్మోతి తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి జింకల పర్వతాలు ఆర్థిక సాయం

**చేర్యాల మే 07 (జనం సాక్షి):**

చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బందేల్లి బందయ్య అగస్మాత్తుగా మరణించగా విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు జింకల పర్వతాలు యాదవ్ మంగళవారం వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 2 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో నరేష్, రాజబాబు, బాబు, వినోద్, రఘు, అశోక్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రటి ఎండను సైతం లెక్కచేయని హమాలీ కార్మికులు

### ఐకెపి ఆధ్వర్యంలో వేగవంతంగా కొనసాగుతున్న వడ్ల కొనుగోలు కేంద్రం

**చేర్యాల మే 07 (జనం సాక్షి):**



మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఎండను సైతం లెక్కచేయకుండా హమాలి కార్మికులు, రైతులు వేగవంతంగా వడ్ల కొనుగోలు కేంద్రం ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతుందని సీఏ కోట మల్లేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు వడ్ల కొనుగోలు కేంద్రంలో మంచినీరు, విద్యుత్ సౌకర్యం, లారీలు, భారదాని కొరతలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తున్నామని రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని ఆమె అన్నారు.

# ప్రవీణ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి మే 7(జనం సాక్షి)**

నాగర్ కర్నూలు పార్లమెంట్ స్థానం నుంచి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ సంఖ్యలో ఓట్లువేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ బర్కత్ పల్లి, చెర్కుర్, నారాయణ పూర్, చౌదర్ పల్లి గ్రామాల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగాలను వదిలి ప్రజలకు సేవ చేయడానికి బిఆర్ఎస్ తరఫున పార్లమెంటు ఎన్నికలలో నిలబడుతున్నాడు అని అతనికి ఎలాంటి ఇతర వ్యాపారాలు లేవు అని అన్నారు. అతన్ని మనం గెలిపిస్తే దేశ పార్లమెంట్



లోనే ఒక ప్రత్యేక గుర్తింపు పొంది ప్రశ్నించే గొంతుకగా ఉండి ఎక్కువ నిధులు తీసుకొచ్చి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కంకణ బద్ధులైతడని పనిచేస్తాడని అన్నారు. ఈ ప్రాంత పిల్లల భవిష్యత్తు కోసం మరిన్ని విద్యాసంస్థలు తీసుకు రావడానికి కృషి చేస్తాడని గతంలో రాష్ట్రంలో గురుకులాల కార్యదర్శిగా ఉండి గురుకులాలను దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం వచ్చే విధంగా కృషి చేశారని వాటిలో చదువుకున్నటువంటి మన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగారు అని తెలిపారు. మన పిలల్లు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో కొనసాగుతున్నారంటే దానికి కారణం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని తెలిపారు. అలాంటి భవిష్యత్తు తరాల కోసం ఈసారి ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ అభ్యర్థి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ విజిత రెడ్డి, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, హైజాక్,మాజీ సర్పంచ్‌లు బాల చెన్నయ్య,అంజి నాయక్, బాల్ లక్ష్మయ్య, నాయకులు మైసయ్య నరసింహా, యాదయ్య, పర్వతాలు, లాలయ్య, రామరాజు, రామచంద్రయ్య, అంజయ్య, రాజు, జంగయ్య, శ్రీను, రాజా శేఖర్, గణేష్, గిరి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

### నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**కల్వకుర్తి మే 7(జనం సాక్షి)**

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వాహనం మితిమీరిన వేగంతో బైక్‌ను ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందడం దురదృష్టకరమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్‌లో ఎమ్మెల్యే వాహనం అత్యంత వేగంతో గ్రామీణ రోడ్లపై మితిమీరిన వేగంతో అడ్డూ అదుపు లేకుండా ప్రయాణించడంతో బైక్ ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు పబ్బతి నరేష్ బైరవపాక పరుశరాములు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమన్నారు.ప్రమాదానికి కారకులైన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని వాహనం నడిపిన డ్రైవర్ పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అన్నారు. మృతుల కుటుంబాల్లో ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం చెల్లించి,బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కనీసం వాళ్ల కుటుంబాలను ఆదరించే నాధుడు కరువయ్యాడని విచారం వ్యక్తం చేశారు.శవాన్ని కూడా ఫ్రీజర్లలో పెట్టలేని ఆసుపత్రి సూపరిండెంట్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితుల కుటుంబం పిల్లలను ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుంచి ప్రత్యేకంగా కేటాయించి చదివించాలని తెలిపారు.

### న్యాయం చేయాలని రోడ్ పై ధర్నా చేసిన కుటుంబ సభ్యులు



ఎమ్మెల్యే వాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో వారి కుటుంబానికి న్యాయం చేయాలని మహబూబ్ నగర్ చౌరస్తాలో కోదాడ మహబూబ్ నగర్ జాతీయ రహదారిపై గ్రామస్తులు కుటుంబ సభ్యులు రోడ్డుపై ధర్నా చేశారు. మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని చనిపోయిన బాధిత కుటుంబాల పిల్లలను చదివించాలని డిమాండ్ చేశారు.

# ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.**

గద్వాల నడిగడ్డ ఏప్రిల్ 7 (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినుయోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్ల రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించారు. ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఓటరు హెల్ప్‌లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమసంఖ్య, పార్ట్ నంబర్‌ను చెక్‌చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు ఇట్టి అవకాశాన్ని బుధవారం సద్వినియోగం చేసుకొని పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలశక్తి పురస్కార్ అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సుధారాణి



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 7 (జనం సాక్షి)**

బాలశక్తి పురస్కార్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కే.సుధారాణి నేడొక ప్రకటనలో తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2024 – 25 సంవత్సరానికి గాను రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డ్ కోసం అర్హులైన చిన్నారులకు అందించనున్న బాలశక్తి పురస్కార్ అవార్డులకు జులై, 31 వ తేదీలోగా ఆన్ లైనులో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 06 నుంచి 18 ఏళ్ల వయస్సు గల బాల బాలికలు వివిద రంగాలలో అనగా ఆవిష్కరణ, సృజనాత్మకత, మంచి అభ్యాస వాతావరణం, సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు, సామజిక సేవ, శాస్త్ర, సాంకేతిక, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలలు అనే వెబ్ సైట్ ద్వారా జులై, 31 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక అయిన చిన్నారులకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు.

# మెదక్ ఎంపీ స్థానం కాంగ్రెస్ దే

**తప్పకుండా విజయం సాధిస్తాం**

**మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు**

**కొండపాక, మే 7(జనం సాక్షి):**
మెదక్ ఎంపీ స్థానం కాంగ్రెస్ దేనిని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని విశ్వనాథ్ పల్లి,రవీంద్ర నగర్, ఆరేపల్లి గ్రామాలలో పిఏసిఎస్ డైరెక్టర్ బుర్గుల సురేందర్ రావు ఆధ్వర్యంలో నీలం మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శాసనసభ



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇందులో భాగంగా అర్హులైన పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత భక్తి ప్రయాణ సౌకర్యాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ప్రజలు అపూర్వ స్పందన కాంగ్రెస్ పార్టీకే ఉందని తప్పకుండా విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యాడ వెంకటేష్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు త్రినేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్, నాయకులు మంద కొమురయ్య, సిద్దులు, కనకయ్య, అమ్ముల కిషన్, వాసరి కనకయ్య, ధర్మరాజు, శ్రీనివాస్, తిరుపతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు వ్యక్తి మృతి

**కొండపాక, కుకునూరు పల్లి, మే 7(జనం సాక్షి):**
పిడుగుపాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కుకునూరు పల్లి మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కుమ్మరి మల్లేశం (36) వ్యవసాయ పనుల నిమిత్తం మంగళవారం ఉదయం కులం వద్దకు వెళ్లాడు. అదే సమయంలో ఉరుములు మెరుపులతో వర్షం పడగా పక్కనే ఉన్న వేప చెట్టు కింద నిలబడగా



ఒక్కసారిగా పిడుగు పడడంతో మల్లేశం అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.



# మతతత్వ బిజెపిని ఓడిద్దాం

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకే సీపీఎం మద్దతు**

**సీపీఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య**

**కొండపాక, మే 7(జనం సాక్షి):**
కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల మధ్య చీలికలు చేస్తున్న మతతత్వ బిజెపిని ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే సిపిఎం పార్టీ అక్కడ ఉంటుందన్నారు. సిపిఎం పార్టీ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం స్వాగతిస్తున్నమన్నారు.మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి మిత్రపక్షాలను ఓడించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ విజ్ఞప్తి చేస్తున్నదన్నారు.పదేండ్ల మోదీ పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు.మదం పేరుతో రాముడి పేరుతో ప్రజల దృష్టిని మరలిస్తుందని,మత ప్రాతిపదికన ప్రజల మధ్య విభజన సృష్టించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నదని ఎద్దేవ చేశారు.పెద్ద నోట్ల రద్దు తో లక్షలాదిమందికి ఉపాధి పోయిందని, అయినప్పటికీ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించకపోగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం మరింత నీరు గాల్చిందన్నారు. కేంద్రంలో లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అందుకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మూడోజు కనకచారి, కొమురవెల్లి కనకయ్య, తాటోజు రవీంద్ర చారి,దొమ్మాట రోడ్డ బెల్లమయ్య,అమ్ముల పరుశరాములు,అమ్ముల కనకయ్య, సీఐటీయూ మండల అధ్యక్షుడు బర్మ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ నగదు స్వాదీనం చూసుకున్న పోలీసులు

**కోహెడ మే 07 (జనం సాక్షి)**
వాహనాల తనిఖీలలో 2,66,000/-రూపాయలు సీజ్ చేయడం జరిగిందని కోహెడ ఎస్ఐ తిరుపతి తెలిపారు. తన సిబ్బందితో మండలంలోని కలిసి గొట్లమిట్ట గ్రామ శివారులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా చింతలపల్లి రమణ తన వాహనంలో రూపాయలు 2,00,000/-ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళుతున్న డబ్బులు సీజ్ చేయడం జరిగిందని, అలాగే బొమ్మడేవేన శ్రీనివాస్ తన వాహనములో 66,000 వేల రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళ్ళుచుండగా సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# వెంకట్రాం రెడ్డిని గెలిపించండి

**బిఆర్ఎస్ నాయకులు సుజిత్ రెడ్డి**

**తూప్రాన్ మే 7(జనం సాక్షి):**
10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల సమస్యలను తీర్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గానికి చేసిన పనులను మీ కళ్ళముందే ఉన్నాయని తెలంగాణ సమస్యలను ఢిల్లీలో వినిపించడానికి కలెక్టర్ పదవిని వదులుకొని ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చిన వెంకట్రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబులు రెడ్డి ప్రధాన కార్యదర్శి ఆంజనేయ గౌడ్ జెడ్పిటిసి రాని సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. తూప్రాన్ మండలంలోని నర్సంపల్లి వట్టూరు ఉపాధి హామీ కూలీలకు మరియు గ్రామాలలో ఇంటింటి ప్రచారం



నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని ఆయన మాట్లాడారు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్ చేసిన సేవలను గుర్తించుకొని ఆయనను మరవకుండా మూడోసారి గెలిపించారని రైతన్నల అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు అప్పులు చేయకుండా ఉండడానికి ఎకరానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారని కరెంటు వల్ల గాని పాముకాటుకు వల్ల గాని రైతులు చనిపోతే 5 లక్షల రూపాయల బీమా ఇచ్చారని మహిళలు తాగునీటికి బావుల వద్దకు వెళ్లి తీసుకురావద్దన్న ఉద్దేశంతో గోదావరి నీటి ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఇచ్చారని అని అన్నారు ఉపాధి హామీ కూలీలకు గతంలో ఏ విధంగా ఉండే ఇప్పుడు ఏ విధంగా ఉందని మీరే గమనించాలని కోరారు మెదక్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డి జిల్లా కలెక్టర్‌గా 11 సంవత్సరాలు పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో కత్తుల సత్యనారాయణ, రాజి రెడ్డి మన్నె కృష్ణ, ప్రశాంత్, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, సంతోష్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించండి

**కోహెడ మే 07 (జనం సాక్షి)**
మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో జోరందుకున్న కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకై తంగళ్లపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్నటువంటి కూలీల వద్దకు వెళ్లి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను నాయకులు వేడుకున్నారు. కాంగ్రెస్ అంటేనే గ్యారెంటీ అనే విధంగా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఏ వాగ్దానాలైతే కాంగ్రెస్ ఇచ్చిందో అరు గ్యారంటీలు అందులో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల విద్యుత్తును అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సౌకర్యం కల్పించింది. మరో గ్యారెంటీగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రైతులు తీసుకున్నటువంటి రుణాల గాను రెండు లక్షల రూపాయలు ఏకకాలంలోనే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చామని, ఇచ్చిన మాట కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని అన్నారు.ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించి కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుకుందామని అదే విధంగా దేశంలో మత విధ్వంసశాలకు



తెరలేపుతున్నటువంటి బిజెపిని, అంతర్గతంగా ఒప్పందంలో నడుస్తున్నటువంటి బిఆర్ఎస్‌ను చిత్తు చిత్తుగా ఓడించి దేశానికి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ,కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పరుచుకుందామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ శాఖల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకట రామిరెడ్డి గెలిపించండి

**వెంకట్రాంరెడ్డి సోదరుని కుమారుడు సుజిత్ రెడ్డి**

**తూప్రాన్ మే 7(జనం సాక్షి):**
పేద ప్రజలకు నిరుద్యోగ యువత శిక్షణ ఉద్యోగం కల్పించడానికి మెదక్ ఎంపీగా అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న వెంకట్రాంరెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని టిఆర్ఎస్ నాయకులు వెంకట్రాంరెడ్డి సోదరుని కుమారుడు సుజిత్ రెడ్డి తెలిపారు. మనోహరా బాద్ మండలం కాళ్లకల్లు ఇంటింటి ప్రచారంలో నాయకులు పురం రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు బాబాయ్‌ని గెలిపిస్తే



ప్రతి మండలానికి ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి ఉచితంగా పెండ్లిలకు ఇస్తామని నిరుద్యోగ యువతకు వెంకట్రాంరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇప్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని మీ బిడ్డల భవిష్యత్తు కు అండగా బాబాయ్ ఉంటారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయంలో 11 సంవత్సరాలు కలెక్టర్‌గా పనిచేసిన అనుభవన వెంకటరామిరెడ్డి ఉన్నత పదని వదులుకొని పేదలకు సేవ చేయడానికి ముందుకు వచ్చారని అన్నారు. ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ స్మశాన వాటికలు అనేక కార్యక్రమాలను ప్రతి గ్రామంలో చేపట్టాలని అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పురం రవి, వెంకట్ గౌడ్, బిక్షపతి రాహుల్ రెడ్డి, గిరిధర్, నరేష్, మంగే నాయక్, ఉదయ్ రంజన్ రెడ్డి, ఆంజనేయులు వివిధ గ్రామాల నాయకులు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పోతుగంటి భరత్ ప్రసాద్‌ని గెలిపిద్దాం

**మల్దకల్ మే 7 (జనం సాక్షి)**

మండల పరిధిలోని విఠలాపురం,మల్దకల్,నాగర్ దొడ్డి,మద్దెలబండ గ్రామలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మంగళవారం ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి, బలిగేరి శివా రెడ్డి మాట్లాడుతూ..గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉచిత బియ్యం పంపిణీ కరోనా ఫ్రీ వ్యాక్సిన్ సిసి రోడ్లు టాయిలెట్స్ సబ్సిడీ ఎరువులు రైతు వేదికలు ఆయుష్మాన్ భారత్ ఫసల్ బీమా పథకం గ్రామపంచాయతీలకు నేరుగా వచ్చే ప్రతి రూపాయి కూడా బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తున్న బడ్జెట్ అదేవిధంగా 500 సంవత్సరాల నుండి ఎన్నో కలలు కన్నా రామ మందిరం కూడా నెరవేర్చారు. మోడీజీ కాబట్టి మన ప్రియతమ నేత నరేంద్ర మోడీని మూడవసారి ప్రధాని చేయాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది.నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్‌కి మద్దతుగా కమలం పువ్వు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు, సీనియర్ నాయకులు దామనాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు దర్సెల్లి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి,మద్దెలబండ వీరన్న గౌడ్, మల్లేష్,రవి ఆయా గ్రామాల కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో 16,47,100/- రూపాయలు భారిగా నగదు పట్టివేత

**కృష్ణ మే 07 (జనం సాక్షి)**



పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కృష్ణ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని చేగుంట చెక్ పోస్ట్ వద్ద మంగళవారం కేంద్ర సాయుధ బలగాలు, ఎక్సైజ్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్, ఎఫ్ఎస్‌టీటీమ్, వాహనాల తనిఖీలు నిర్వహించగా మహమ్మద్ హుస్సేన్ తండ్రి పేరు మహమ్మద్ సాదిక్ చెందిన వ్యక్తి వాహనం పైన వస్తుండగా క్షుణంగా తనిఖీ చేయగా భారీగా నగదు 16,47,100/- రూపాయలు పట్టుకోవడం జరిగింది అట్టి డబ్బులకు ఎలాంటి రసీదు లేనందున వాటిని ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్‌కి పంపించడం జరిగిందని. ఎస్సై నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎఫ్ఎస్‌టిటీమ్, ఎక్సైజ్ పోలీసులు,(ఐటి బిపి)సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

### కాంగ్రెస్, సీపీఐ ఆధ్వర్యంలో జాలపల్లిలో ప్రచారం

**చేర్యాల మే 07 (జనం సాక్షి):**

సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని జాలపల్లి గ్రామంలో కాంగ్రెస్, సిపిఐ నాయకులు మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ చెటుకూరి కల్యాణి- కమలాకర్, సీపీఐ ధూల్మిట్ట మండల కన్వీనర్ వలబోజు నరసింహ చారి లు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది



రోజులకే 6 గ్యారంటీలలో భాగంగా 200యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఆరోగ్య శ్రీ కింద 10లక్షలు, రూ. 500లకే గ్యాస్ వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ప్రభుత్వంగా నిలిచిందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ 10 సంవత్సరాల బిజెపి పాలనలో నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు దారా దత్తం చేస్తూ అప్పనంగా అమ్మేస్తున్నారన్నారు. బిజెపి కి మత రాజకీయాలు తప్ప ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డ దాఖలాలు లేవని విమర్శించారు. కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర గంగాధర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బందారం సాగర్, చెటుకూరి ఆంజనేయులు, మెతుకు సత్తిరెడ్డి, చెటుకూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీలం మదుకు మద్దతుగా ఉపాధి హామీ కూలీలతో ప్రచారాన్ని నిర్వహించిన వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**వెల్దుర్తి మే 7 (జనం సాక్షి)**

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మదుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచారాన్ని జోరందించారు వెల్దుర్తిలోని పబ్బ చెరువు కట్ట వద్ద జరుగుతున్న ఉపాధి హామీ కూలీల వద్దకు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెళ్లి అక్కడ ఉపాధిక్కురులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి తమ అభ్యర్థి అయిన నీలం మధు గెలుపుకు సహకరించాలని వారు కోరారు. ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీయే ప్రారంభించిందని గ్రామాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఏదో ఒక పని కల్పించాలన్న ఉద్దేశంతో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించడం జరిగిందని దీని ద్వారా కోట్లాదిమంది నిరుపేద ప్రజలకు ఉపాధి లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని చెప్పడానికి ఈ పథకమే ఆదర్శమని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి అన్నారు. అనంతరం జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నీలం మధు ఓ గొప్ప సంఘసంస్కర్త అని నిరుపేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల



ముదిరాజ్ బిడ్డకు ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగిందని అందుకు అందరు సహకరించి నీలం మధు ముదిరాజును గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్‌తో పాటు నరసింహారెడ్డి, కృష్ణ గౌడ్, తలారి మల్లేశం తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ సుభిక్షం



బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు

**చేర్యాల మే 07 (జనం సాక్షి):**

బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని వార్డు కౌన్సిలర్ జుబేదా బేగం ఇక్బాల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి భూరగోని తిరుపతి గౌడ్ అన్నారు. మంగళవారం రోజు భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుకై ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం చేర్యాల పట్టణంలో 7వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే తెలంగాణ సుభిక్షంగా ఉందని రైతులకు రైతుబంధు, రైతు భీమా, రుణ మాఫీ, స్త్రీలకు ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ డెలివరీ వంటి పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళి గౌడ్, రాజు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ రెడ్డి

**టేక్మాల్ మే 7 (జనం సాక్షి)**



టేక్మాల్ మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులు చేపట్టిన అభివృద్ధి పనులను మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఈనెల 13 తేదీ రోజు జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలకుర్తి శేరిపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కుర్తి రవీందర్ రెడ్డి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాకలి మల్లేష్ ఎన్ఎస్‌యుఐ గ్రామ అధ్యక్షుడు మహేందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల్ కార్యదర్శిలు ప్రసాద్, షాదుల్ మరియు నాయకులు రామ్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ఆధ్వరంలో విస్తృత ప్రచారం

**కృష్ణ. మే 07 (జనం సాక్షి)**



మండలం చేగుంట గ్రామంలో మంగళవారం బిజెపి కార్యకర్తలు నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం బిజెపి పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలో మూడు నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ పది సంవత్సరాలుగా మతకాల్లోలాలు, విద్వేషాలు లేని పాలన కొనసాగింది. ముస్లిం మహిళలు కోసం ట్రిపుల్ తలా చట్టాన్ని రద్దు చేశారన్నారు. దేశ రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యం అవుతుంది అని తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి, దళిత మూర్ఛ ఉపాధ్యక్ష మారెప్ప, భగవాన్, చంద్ర స్వామి, భూత అధ్యక్ష రమేష్ గౌడ, టీ.కర్రెప్ప, సాబు, మల్లప్ప, అంజప్ప, మోడీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తాం

## మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహిమోద్దీన్



**దౌల్తాబాద్ మే 7(జనం సాక్షి )**

ఎంపీగా గెలిచిన 30 రోజుల్లో 100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేసి యువతకు అండగా నిలుస్తామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహిూమోద్దీన్ పేర్కొన్నారు. మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డికి మద్దతుగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు ఏర్పాటు ద్వారా 7 నియోజక వర్గంలలో కోచింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి నిరుపేద యువతీ, యువకులకు కోచింగ్ అందించడం జరుగుతుందన్నారు. వృత్తి నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ నిర్మించి నిరుపేదలకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కలెక్టర్గా పనిచేసిన వెంకట్రామరెడ్డికి విశేషమైన పరిపాలనా అనుభవం ఉందని, పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించడం జరుగుతుందన్నారు. తాగు, సాగు నీళ్లు, 24 గంటల కరెంటు అందించిన కేసీఆర్ కే జై కొట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు హైమద్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు పూజిత వెంకట్ రెడ్డి, దొమ్మాట మాజీ సర్పంచి మోహన్ రావు, మాజీసర్పంచులు, యూత్ నాయకులు సయ్యద్ ఖలిలోద్దీన్, బిఆర్ఎస్ నాయకులు పబ్బ అశోక్ గుప్తా, ముత్యం గారి స్వామి, నాగరాజు,పవన్ కళ్యాణ్, నరేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



**సంగారెడ్డి ప్రతినిధి, మే 7 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నిలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో నాయకులుపార్టీని మారుతున్నారు.సంగారెడ్డి జిల్లా సదాశివపేట, కొండాపూర్మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు చైర్మన్ ప్రభు గౌడ్ అనుచరులతో కలిసి కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి టీఎస్ ఐఐటి చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతుండడంతో ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేర్చినట్లు తెలిపారు. ప్రభు గౌడ్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ తనకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీలో సిద్ధాంతాలకు నష్టం కలిగించే విధంగా అధినేతల కార్యచరణ ఉందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల వరకు మేము కష్టపడి పనిచేసిన సరైన గుర్తింపు లేనందున, ఎంపీ టికెట్ విషయంలో సంగారెడ్డి జిల్లా వాసులకు అన్యాయం చేశారని అన్నారు. అందువలన బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు భారతి రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు రమేష్ బాబు, జ్ఞానేశ్వర్, సుధాకర్ గౌడ్, వెంకటేశం గుప్తా, బి మనోహర్, యాదగిరి, కిషన్, రాములు, వాజిద్, ఎండి ఖాన్, ఎండి బాబా, సుభాష్, కొండల్, మల్లేష్ యాదవ్, శ్రీదేవి, శ్రీనివాస్, ఎండి యాకూబ్, రాజేష్, గణేష్, నాగేష్, నారాయణ, శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, జిల్లా బీసీ సంఘం సెక్రటరీ శ్రీనివాస్, స్టేట్ బీసీ సంఘం కార్యదర్శి శేఖర్, జిల్లా బిసి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం, రాములు, జగదీష్, పి నిర్మల, ధనంజయ, అశోక్ రాజ్, వెంకట్ రాములు, కిష్టయ్య పార్టీలో చేరారు.

## మాధవనేని రఘునందన్ రావు విజయం ఖాయం

### ఓబిసి మండల అధ్యక్షులు తుమ్మల గణేష్



**దౌల్తాబాద్ మే 7 (జనం సాక్షి)**

బిజెపి ఎంపీ అభ్యర్థి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే, మాధవనేని రఘునందన్ రావు గెలుపు ఖాయమని బిజెపి ఓబిసి మండల అధ్యక్షులు తుమ్మల గణేష్ అన్నారు. మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు విజయం ఖాయమైందని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ మాయ మాటలు జిల్లాలో ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. 10 సంవత్సరాలుగా ప్రజాధనాన్ని దోచుకుని ధనవంతులకు దోశ పెట్టిన బిఆర్ఎస్ పార్టీ అయితే గెలిచిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆ విషయాన్ని ప్రజలు మర్చిపోయన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం కోసం ప్రజలు వారి ఓట్లను మెదక్ అభ్యర్థి అయిన రఘునందన్ రావును ఓటేసి గెలిపించే ప్రక్రియలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.



## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

**నాగిల్గిద్ద మే 7 (జనం సాక్షి)**

నారాయణఖేడ్ నియోజికవర్గంలోని నాగల్గిద్ద మండల్ మోర్గి గ్రామ యువకులు గాలే వినోద్, ఇమ్మానుయేల్, ధనరాజ్, ప్రశాంత్, విలన్ గార్లకు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు శంకరాయస్వామీ, నగల్ గిద్ద మండల్ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధికి, సంక్షేమ పతకాలకు ఆకార్సితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు యూత్ అధ్యక్షులు ఓంకార్ స్వామి ఉన్నారు.

## నీలం మదు సమక్షంలో కాంగ్రెస్లో చేరిన డాక్టర్ నరాల పెంటయ్య

**తూప్రాన్ మే 7( జనం సాక్షి):**



మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ నరాల పెంటయ్య ఆధ్వర్యంలో 50 మంది ఆయన అనుచరులు మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు మాజీ ఉపసర్పంచ్ బిక్షపతి అనుచరులతో పార్టీలో చేరారు. కళ్ళకల్ జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, మాజీ రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## నర్సాపూర్లో తలపెట్టిన సభను విజయవంతం చేయాలి

**వెల్దుర్తి మే 7 (జనం సాక్షి)**



గులాబీ దళపతి కెసిఆర్ నర్సాపూర్లో తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాసాయిపేట మాజీ సర్పంచ్ చిటిమిల నాగరాజు అన్నారు. రైతుల సంక్షేమం కొరకు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలు కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైందని 10 సంవత్సరాలు రైతులు సుభిక్షంగా ఉండి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా అభివర్ణించిందంటే అది కేవలం మాజీ సీఎం కేసీఆర్ సర్వే రైతుబంధు రైతు బీమా కాళేశ్వరం కాలువల ద్వారా సాగునీరు అందించడం జరిగింది. కావున వెంకట్రాం రెడ్డికి మద్దతుగా నర్సాపూర్లో తలపెట్టిన భారీ బహిరంగ సభను వెల్దుర్తి మాసాయిపేట మండలాల టిఆర్ఎస్ శ్రేణులు భారీగా కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్ సంక్షేమ పథకాలు నీలం మధును గెలిపిస్తాయి

## మాజీ సర్పంచులు ఆది వేణుగోపాల్, భద్రయ్య

**దౌల్తాబాద్ మే 7 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజు గెలుపునకు దోహద పడతాయని దౌల్తాబాద్ మాజీ సర్పంచులు ఆది వేణుగోపాల్, మాదంశెట్టి భద్రయ్యలు తెలిపారు. నీలం మధుకు మద్దతుగా మంగళవారం మండల కేంద్రమైన దౌల్తాబాదులో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న నీలం ముదిరాజుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు రోజుకు 300 చొప్పున కూలీ డబ్బులు చెల్లించడానికి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని కూలీలకు వివరించారు. ఎన్నికల అనంతరం రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు మంజూరు చేస్తామని,ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాకొల్ల ఆంజనేయులు గౌడ్, బ్యాగరి రాజు, మార్కంటి మల్లయ్య, కుమ్మరి శ్రీనివాస్, గొల్లమహేష్, తలారి మహేష్, అల్వాల స్వామి పాల్గొన్నారు.

## నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

### ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు

**దౌల్తాబాద్ మే 7(జనం సాక్షి )**



రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు చేస్తానని గుర్తించిందని, పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పేద బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారులాలు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా యువ నాయకుడు నీలం మదును భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. బిజెపి పార్టీకి క్యాడర్ లేదని, బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజా పరిపాలన కొనసాగిస్తుందని,పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని రాబోయే ఎన్నికల్లో ఎక్కువ ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు.

# ఈదురు గాలులతో భారీ వర్షం

### పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొండపాక,మే 7(జనం సాక్షి):
కొండపాక మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా నలుపు రంగులోకి మారి అయిదు నిమిషాలు పాటు చీకటిమయం అయ్యింది.అర్ధగంట పాటు ఈదురు గాలులతో పాటు ఉరుములు,మెరుపులుతో కూడిన భారీ వర్షం కురిసింది.విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దుద్దెడ ఏఈ సత్యం తెలిపిన వివరాల ప్రకారం బందారం,కొండపాక, మర్పడ్గ,దమ్మక్క పల్లి గ్రామాలలో పోల్ విద్యుత్ వైర్లు తెగిపడ్డాయన్నారు.దమ్మక్కపల్లిలో ఈదురు గాలులకు రహదారికి అడ్డంగా పెద్ద చెట్టు పడింది. వర్షం కారణంగా గంటపాటు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.ఉదయం నుంచి ఎండకు అల్లాడిన ప్రజలు వర్షానికి ఉపశమనం పొందారు.

## కెసిఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

### నర్సాపూర్ కు పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి



వెల్దుర్తి మే 7 (జనం సాక్షి)
నియోజకవర్గమైన నర్సాపూర్లో నేడు సాయంత్రం నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో కార్యక్రమంను విజయవంతం చేయాలని వెల్దుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి కోరారు. మంగళవారం వెల్దుర్తిలో జనం సాక్షితో మాట్లాడుతూ.. మెదక్ బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా నర్సాపూర్ లో నేడు సాయంత్రం నిర్వహించే రోడ్ షోకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావడం జరుగుతుందని నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వెలిచాల రాజేందర్ రావు గెలుపుకు కృషి చేయాలి

### యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతకింది కుమార్

కోహెడ మే 07 (జనం సాక్షి)
కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికులు పని చేయాలనీ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతకింది కుమార్ పిలుపునిచ్చారు. ఉద్యమాల గడ్డ కరీంనగర్ బిడ్డ వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఖాయమని, కరీంనగర్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని అని కుమార్ అన్నారు.ప్రస్తుతం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నెరవేర్చుతుందని రాబోయే రోజుల్లో ప్రజల శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు.





## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తా

### బిఆర్ఎస్ పార్టీ మక్తల్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి

మక్తల్ మే 07 (జనం సాక్షి)
గత నాలుగు రోజుల క్రితం కొన్ని అనివార్యాల కారణాలవల్ల బిఆర్ఎస్ పార్టీ మక్తల్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు పత్రికాముఖంగా రాజీనామా పత్రాన్ని సమర్పించిన మహిపాల్ రెడ్డి ప్రస్తుతం రాజీనామాను ఉపసంహరించుకుని బిఆర్ఎస్ లోనే కొనసాగుతున్నట్టు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. తన పూర్తి సహకారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి ఉంటుందని ఆయన నాయకత్వంలోనే పనిచేస్తానని అలాగే ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపుకు, పార్టీ కోసం పనిచేస్తానని తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మాగనూరు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఊట్కూర్ మండల అధ్యక్షుడు డి లక్ష్మారెడ్డి, ఎండి సలీం పార్లమెంట్ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ మక్తల్ ఇన్చార్జి, చిన్న హనుమంతు బిఆర్ఎస్ పార్టీ మక్తల్ టౌన్ ప్రెసిడెంట్, బిఆర్ఎస్ నాయకులు అరవింద్ కుమార్ ఆశి రెడ్డి, పి చంద్రశేఖర్ మాజీ సర్పంచ్, ప్రతాపరెడ్డి మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజలే పాలకులు

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూచకుళ్ల సుహాసన్ రెడ్డి
- కందనూలు ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గెలుపు తథ్యం



బిజినేపల్లి మే 7 (జనం సాక్షి):
తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో ప్రజలే పాలకులని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూచకుళ్ల సుహాసన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ మండల నాయకులు, రైతులతో కలిసి పాలాభిషేకం చేసి మాట్లాడారు. ఎన్నికల కోడ్‌తో మిగిలిపోయిన రైతుల ఖాతాల్లో సోమవారం రాత్రి రైతు భరోసా (రైతుబంధు ) నగదును సీఎం రేవంత్ రెడ్డి జమ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి వెళ్ళిన బీఆర్ఎస్ ప్రభుత్వం తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రైతులకు పెట్టుబడి సాయం రైతుబంధు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని తప్పుడు ఆరోపణలు చేసిన వారికి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్రంలో, కేంద్రంలో పదేళ్ళు అధికారంలో ఉండి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిందేమీ లేదని, కేవలం ప్రజా ధనాన్ని ఇష్టానుసారం దోచుకొని కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. గ్రామాలకు వచ్చే ప్రతిపక్ష పార్టీల నాయకుల మాయ మాటలు నమ్మితే గోసపడుతామని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి 3లక్షల ఓట్ల మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, ఎంపీటీసీ శ్రీశైలం, కర్నాటి తిరుపతయ్య, గంగనమోని తిరుపతయ్య, గోవింద్ నాయక్, భగవంత్ గౌడ్, కత్తె ఈశ్వర్, ముక్తార్, మొల్గర రాములు, పంథ్ల పాషా వెంకటేష్ గౌడ్, అజీజ్, శ్రీనివాస్ గౌడ్, పిట్టల బుచ్చన్న, వంగ వినిత్ గౌడ్, పులేందర్ తదితరులు ఉన్నారు.

# మోడీ పాలనలో ప్రపంచ ఐదవ ఆర్థిక శక్తిగా భారత్

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి



వనపర్తి బ్యూరో మే 07 (జనం సాక్షి)
నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం ప్రపంచ ఐదవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కోసం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం నాడు గోపాల్పేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రెండు లక్షల రుణమాఫీ ధాన్యానికి మద్దతు ధరపై 500/- బోనస్,పెట్టుబడి సాయం రైతు భరోసా పేరిట ఎకరాకు 15000, రైతు కూలీలకు 12,500 ఇస్తానని అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతాంగానికి ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని, ఐదు నెలలైనా రైతు భరోసా దిక్కులేదని ఇప్పుడు రైతులు ఓట్లు వేయరని గ్రహించి మే తొమ్మిదో తారీఖు లోపు రైతు భరోసా పూర్తి చేస్తానని అంటే పెట్టుబడి సాయం పంటలు వేసే ముందు ఇస్తే పెట్టుబడి సాయం అవుతుంది కానీ పంట కోతలు కోసిన తరువాత పెట్టుబడి సాయం ఎలా అవుతుందని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా అధికారంలోకి వస్తే ఆర్థిక వ్యవస్థలో మూడవ స్థానానికి నిలబెట్టే గ్యారెంటీ నాది అని మోడీ హామీ ఇచ్చారని మోడీ గ్యారెంటీ అంటే పూర్తిగా పూర్తయ్యే గ్యారెంటీ అని రాబోయే కాలంలో భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలపడానికి అహర్నిశలు శ్రమిస్తున్న నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడి పోతుగంటి భరత్ ప్రసాద్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో గోపాల్పేట మండలం మాజీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి ఏదుట్ల మాజీ సర్పంచ్ నారాయణ కృష్ణ, పరశురాం, మల్లికార్జున్, వామన్ గౌడ్, శివ శ్రీశైలం తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పార్టీలు మారినా జెండాలు మార్చినా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నినాదం బహుజన వాదమే

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు బిఎల్ఎఫ్ సంపూర్ణ మద్దతు

### బిఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంఎం గౌడ్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మే 7 (జనం సాక్షి):
బిఆర్ఎస్ నాయకుడు విద్యావేత్త నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీలు మారినా జెండాలు మార్చినా అతని నినాదం బహుజన వాదమే అని అతని గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంఎం గౌడ్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకులాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దడంతో పాటు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విద్యలో ఉన్నత స్థానాలకు తీసుకు వెళ్ళడం జరిగిందని అలాంటి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సబ్బండ వర్గాలు అండగా నిలిచి గెలిపించాలని కోరారు. బిజెపి బీఎస్పీ కుమ్మక్కు రాజకీయాలు చేయడం వల్లే ఆయన బిఎస్పీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరి పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ తరపున పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు బహుజన లెఫ్ట్ పార్టీ (బిఎల్ఎఫ్) సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కవులు, కళాకారులు, మేధావులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బిఎల్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై గొంతెత్తి చాటే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. విద్యార్థులు కార్మికులు కర్షకులు ఉద్యోగులు ఏకమై డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ పరిరక్షణ జరగాలంటే ప్రవీణ్ కుమార్ ను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య నాగయ్య వెంకటయ్య తిరుపతయ్య భాస్కర్ నాగరాజు ఆంజనేయులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం రావాలంటే వంశీ చంద్ రెడ్డి గెలుపుతోనే సాధ్యం

మక్తల్ మే 07 (జనం సాక్షి)
ఇందిరమ్మ రాజ్యం రావాలంటే వంశీ చంద్ రెడ్డి గెలుపు తోనే సాధ్యమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులో వంశీచందర్ రెడ్డి గెలుపుకై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బి రవికుమార్ కట్ట సురేష్, వాకిటి హనుమంతు, వాకిటి శ్యామ్, వర్కూర్ అంజనేయులు, వి కిష్టప్ప, కల్లూరి గోవర్ధన్, వి భీమేష్, కారంపొడి శ్రీనివాసులు, వి రాజు, బి కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్రలో బీసీలను నట్టేట ముంచిన బిజెపి

**బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని దేవరకద్ర నియోజకవర్గంలో అత్యధిక బీసీ జనాభా ఉన్న కూడా ప్రధాన రాజకీయ పార్టీలు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలను పూర్తిగా విస్మరించి అగ్రవర్ణాలకు టికెట్లు కేటాయించాయని, పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ప్రధాన పార్టీలు అదే ధోరణి అవలంబించాయని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఏం.శ్రీనివాస్ సాగర్ అన్నారు. మంగళవారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలన్నీ బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నాయని రాజకీయంగా బీసీలకు ఎలాంటి అవకాశాలు ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు . లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీసీ సమాజ్ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి సమావేశాలు నిర్వహించి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు వెళ్లాలి అనే



అంశంపై ఈరోజు దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో చర్చించుకోవడం జరిగిందన్నారు. బీచి సామాజిక వర్గాలు అన్ని ఏకమైతే బీసీలు తప్ప మరెవ్వరూ గెలవలేరన్నారు. గతంలో గద్వాల నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన గట్టు భీముడు ఎమ్మెల్యేగా గెలవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో అత్యధిక బీసీ జనాభా ఉందని దాంట్లో అత్యధికంగా సగర (ఉప్పర) ఓటర్లు ఉన్న నియోజకవర్గం తెలంగాణలోనే దేవరకద్ర నియోజకవర్గం అని అటువంటి నియోజకవర్గంలో గత కొన్ని ఏళ్లుగా బిజెపి పార్టీలో ఉంటూ రాష్ట్రస్థాయి పదవిలో ఉన్న ఎగ్గని నరసింహులు పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా మంచి పేరు సంపాదించుకున్నారని అదేవిధంగా ఇదే సామాజిక వర్గానికి చెందిన మీర్పేట్ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న కూడా నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తున్నారన్నారు. బిజెపి వీరిద్దరి పక్కకు పెట్టి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఒక్కరోజు ముందు పార్టీలో చేరిన అతనికి దేవరకద్ర బీజేపీ అసెంబ్లీ టికెట్ ఇచ్చి అగ్రవర్ణాధిపత్యానికి నిదర్శనంగా నిలిచిన వ్యక్తి ప్రస్తుత మహబూబ్ నగర్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి పరిణామాలతో భారతీయ జనతా పార్టీ బీసీలలో తీవ్ర వ్యతిరేకతను మూట కట్టుకున్నదని ఈ పార్లమెంటు ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీ కుల సంఘ ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు కలిసి బిజెపి ఓటమి ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మెదరి రమేష్, బోయ కురుమయ్య, నాగేష్ గౌడ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ నాయకులు జంగం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు .



## జయం అగ్రోటేక్ అధినేత ఇస్మాయిల్, మాజీ సర్పంచ్ కర్రెన్న కాంగ్రెస్‌లో చేరిక

**మల్దకల్ మే 7(జనం సాక్షి)**

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం విఠలాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జయం అగ్రోటేక్ అధినేత ఇస్మాయిల్,మాజీ సర్పంచ్ కర్రెన్న లతో పాటు బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులతో కలిసి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్యసమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పథకలతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్వాల రాజశేఖరరెడ్డి, పెదొడ్డి తాటికుంట రామచంద్రారెడ్డి, అంజి, మల్లెందొడ్డి మద్దిలేటి, ఎంపిటిసి లోకన్న, జయన్న, బుచ్చన్న, సత్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ

**మాగనూర్ మే 7 (జనం సాక్షి):**

మూడోసారి దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవుతారని ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంక రోలా రవికుమార్ అన్నారు. మాగనూర్ మండలంలోని వడ్వాట్ గ్రామంలో మంగళ వారం బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి వెనుక ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పాలమూరు పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.దేశం కోసం ధర్మం కోసం ప్రగతి కోసం బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# ఎన్నికల మైక్రో అబ్జర్వర్లకు శిక్షణా తరగతులు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 7 (జనం సాక్షి):**

మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నుల ను నిశితంగా పరిశీలించగల్గుతారని నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మంది రంలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణా తరగతులలో సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, మాట్లాడుతూ మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతు న్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాల ని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలూ ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సాంకేతిక లోపాల వల్ల ఈ.వీ.ఎం లు పనిచేయకపోతే, వాటి స్థానంలో వేరే ఈవీఎంలను ఎలా అమరుస్తున్నారు అన్నది పరిశీలన చేయాల న్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్‌లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, తెలిపి నారు. 18 అంశాలకు సంబంధించిన నివేదికను ఎప్పటికప్పుడు జనరల్ అబ్జర్వర్ కు నేరుగా



పంపాలని సూచించారు. పోలింగ్ ప్రారంభమె నప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోలో జిల్లా ఎన్నికల ట్రైనింగ్ అధికారి గోపాల్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు




## జర్నలిస్టు రాము మృతి పట్ల సంతాపం

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 7 (జనం సాక్షి):**

అనారోగ్యంతో మృతి చెందిన నాగర్ కర్నూల్ జర్నలిస్టు రాసాల రాము అకాల మృతి పట్ల నాగర్ కర్నూల్ జర్నలిస్టులు సంతాపం తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన సంతాప సభలో జర్నలిస్టు రాము చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ జర్నలిస్ట్ రాము వివిధ పత్రికల్లో నిస్వార్థంగా సేవలు అందించారని తెలిపారు. రాము అకాల మరణం జర్నలిస్టులకు తీరని లోటని జర్నలిస్టులు వెల్లడించారు. రాము మృతితో అనాథలైన కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి తగిన న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామని జర్నలిస్ట్ నాయకులు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు కందికొండ మోహన్, కేఎస్ సురేష్, రామ్ లక్ష్మణ్, ఎండి.దర్వేష్, కొండ కింది మాధవరెడ్డి, ఖానాపురం ప్రదీప్, బాలస్వామి, వివిధ మాధ్యమాల జర్నలిస్టులు సహదేవుడు, సైదులు, వసీం, రియాజ్, రామకృష్ణ, వెంకట్, సుధాకర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదాని, అంబానీ ఆస్తులు పెంచేందుకే మోడీ కృషి



**సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు**

**మక్తల్ మే 07 (జనం సాక్షి)**

ప్రధాని మోడీ ఆదానీ అంబానీ ఆస్తులు పెంచేందుకే పని చేస్తున్నాడని వనపర్తి జిల్లా సిపిఐ కార్యదర్శి కె విజయరాములు ఆరోపించారు. మంగళవారం ఆయన సిపిఐ నాయకులు కార్యకర్తలతో కలిసి నర్వ మండలం బెక్కర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఎన్నికల ప్రచారం అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రిలయన్స్ ఆదాని అంబానీ ఆశలు పెంచేందుకు కృషి చేస్తుందని ఆరోపించారు. పదేళ్ల బిజెపి ప్రభుత్వంలో ప్రభుత్వ ఆస్తులు విక్రయి స్తున్నారని మోడీ జంతన్ ఖాతాలు తెరిపి ంచి ప్రజలను మోసం చేశారని ఆరోపించా రు. నల్లధనం వెలికి తీస్తానని చెప్పి ఓట్లు వేసుకొని రైతులు కూలీలు నిరుద్యోగుల పాలిట శాపంగా మారారని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డి పతకం ఎక్కిందని పదేళ్ల చంద్రశేఖర రావు పాలనలో రాష్ట్రం అప్పుల పాలైన ఆరోపిం చారు. సిపిఐ పోరాటం ద్వారా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తెచ్చిందని కూలీలతో అన్నారు. వంశీ చంద్రారెడ్డిని గెలిపిస్తే పాలమూరును అభి వృద్ధి చేస్తారని అలాగే ప్రధానిగా రాహుల్ గాంధీని చేస్తే దేశం మరింత అభివృద్ధి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం మల్లేష్ కుతుబ్ ఎర్రన్న సౌలు నిస్సార్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

**సదాశివపేట మే 7 (జనం సాక్షి)**

ఒకటో వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి. విశ్వనాథం ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు నిర్మలా జగ్గారెడ్డి పిలుపు మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి రామన్న లక్ష్మణ్ శీను రాజు సతీష్ చందు హాజీ హఫీస్ రాజు వెంకట్ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన మల్లేపల్లి మాజీ సర్పంచ్

### ఆహ్వానించిన నీలం మధు ముదిరాజ్

**కొండాపూర్ బీమే 7 (జనం సాక్షి)**

మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ సర్పంచ్ శివాలీలా జగదీశ్వర్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువకప్పుకున్నారు. ఆయనతో పాటు మాజీ వార్డు మెంబెర్స్ లక్ష్మి కాంత్ రెడ్డి, సుధాకర్, తలారీ శేఖర్, జాకీరాబీ, గ్రామస్తులు శ్రీనివాస్ విజయరావు, వడ్ల రమేష్, రామచందర్ ,వెంకటేశం, షేక్ కలిమ్, యాకోబు, చంద్రయ్య, రహేమద్అలీ,చోటు జాశ్వంత్‌లు పార్టీలో చేరారు.



## మెదక్‌లో ఎగిరేది గులాబీ జెండానే

**దౌల్తాబాద్ మే 7(జనం సాక్షి )**

మెదక్ ఎంపీ స్థానంలో మరోసారి గులాబీ జెండానే ఎగురుద్దని కోనాపూర్ మాజీ ఉప సర్పంచ్ అందె రాజిరెడ్డి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిటుకుల స్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అమలుకాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసి అధికారాన్ని చేపట్టిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పథకాలను పక్కనబెట్టి గాలి మాటలతో పబ్బం గడుపుతున్నారన్నారు. బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మాజీ సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పదాల రాములు

**దౌల్తాబాద్ మే 7(జనం సాక్షి)**

మెదక్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో గురువారం నిర్వహించే కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు పదాల రాములు అన్నారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండ సురేఖ, పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారు. కార్యకర్తలు,నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దశరథ్ రెడ్డి, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ భద్రయ్య, కాంగ్రెస్ నాయకులు డాకోళ్ల ఆంజనేయులు గౌడ్, పదాల మల్లేశం, బ్యాగరి రాజు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# పాలెం డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే

- సీనియర్స్ గమ్యమే జూనియర్స్‌కి మార్గం నిర్దేశం
- ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ విద్యా రాణి

**బిజినపల్లి, మే 7 (జనం సాక్షి)**

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కాలేజిలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నిర్వహించిన ఫేర్ వెల్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్. విద్యా రాణి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని ఇచ్చారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరంతా ఉన్నత చదువులు చదివి మీరు కళాశాలకు ఈ తల్లిదండ్రులకు చక్కటి పేరు ప్రత్యేకతలు తీసుకురావాలని కోరారు. కళాశాలలో నిర్వహించిన నిర్వహించబోయే వివిధ కార్యక్రమాల గురించి సూక్ష్మంగావివరించారు. మీ జీవితంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా చదువుకు దూరం కావద్దని స్ఫూర్తినింపారు. కళాశాలలో అధ్యాపకులు అంకితభావంతో చేస్తున్నారని కొనియాడారు వారి సేవలను మీరు ఎల్లవేళలా మీకోసం అహర్నిశలు తపించే అధ్యాపక బృందం కళాశాలలో ఉండడం మీ అదృష్టమని భావించారు. జరగబోయే పరీక్షల నిమిత్తం మీరందరూ కష్టపడి బాగా చదివి పాస్ పర్సంటేజ్ ని తీసుకురావాలని కాలేజీ అభివృద్ధిలో మీ పాత్ర ఉండాలని మీరు ఎదిగి భవిష్యత్తులో ఆల్మని సభ్యులుగా కళాశాలకు రావాలని కోరారు. మీ గమనం మీ గమ్యమే జూనియర్స్ కి మార్గం నిర్దేశమని ఫైనల్ ఇయర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల గత సంవత్సరం సాధించిన న్యాక్ గ్రేడును గుర్తుచేస్తూ అతి త్వరలో కళాశాల సాధించబోయే అటానమస్( స్వయం ప్రతిపత్తి ) గురించి విశేషంగా వివరంగా విద్యార్థులకు వివరించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మొదటిది ఎం వి ఎస్ కళాశాల కాగా, రెండవది నాగర్ కర్నూల్ జిల్లా లో మొదటిది అవుతున్నదని గుర్తు చేశారు. కళాశాల అటానమస్ గుర్తింపు అనంతరం అభివృద్ధి దశలో ఉంటుందని, కొత్త కోర్సులు, పెరుగుతా యని గుర్తు చేశారు. మధ్యాహ్న సమయంలో విద్యార్థులు ఆటపాటలతో అబ్బురపరిచారు. సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

**సదాశివపేట మే 7 (జనం సాక్షి)**



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రాంరెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులుప్రచారం నిర్వహించారు. మంగళవా రం సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థి వెంకటరామ రెడ్డి మద్దతుగా సదాశివపేట మండలంలోని మేలిగి రిపేట, గొల్లగూడెం, తంగడపల్లి, మద్దికుంట, నిజాంపూర్ బొబ్బిలి గ్రామ, కోనాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సదాశివపేట ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలు చెప్పి పేద ప్రజలను తప్పుదారి పట్టించి అధికారంలోకి వచ్చిందని అమలు చేయని పథకాలు ఎన్ని ఉన్నాయని ఈ పథకాలను అమలయ్యే విధంగా చేయడానికి ఎంపీ అభ్యర్థి అయిన వెంకట్రాం రెడ్డి కారు గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయా గ్రామాల ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు హనుమంత్ రెడ్డి, సంగమేశ్వర్, మునిగే నవీన్, నల్లల కుమార్, అరిఫోద్దీన్ పద్మశాలి రమేష్, సర్వేశ్వర్, మక్సూద్ కృష్ణారెడ్డి, శ్రీశైలం, రమేష్ విట్టల్ రెడ్డి, రవి నర్సింలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించండి



### గండీడ్ మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు పెంట్యా నాయక్

గండీడ్ మే 7 (జనం సాక్షి)

కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని గండీడ్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యా నాయక్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన మండల పరిధిలోని పగిడియాల్, పరుగుల తండా, పంచాంగల్ తండాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా గాలికి వదిలేసిందన్నారు. కాంగ్రెస్ నాయకులకు అధికార దాహం తప్ప ప్రజా సమస్యలు పట్టవని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో విద్యుత్ కోతలు, మంచినీటి సమస్యలు, తదితర సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కానీ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోకుండా పార్లమెంట్ ఎన్నికలపై మాత్రమే దృష్టి సారించిందని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ కోతలు, మంచినీటి సమస్య, పంటల కొనుగోలు, ఇలాంటి సమస్యలు ఎప్పుడూ లేవని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని కోరుకునే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పగిడియాల్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

### చిట్కుల్‌లోని దుర్గామాత ఆలయంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి బ్యూరో, మే 7 (జనం సాక్షి):**

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం ముదిరాజ్ మంగళవారం స్థానిక దుర్గామాత ఆలయంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్చెరు నియోజకవర్గం చిట్కుల్ గ్రామంలోని దుర్గమ్మ ఆలయాన్ని దర్శించుకుని, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ అభ్యర్థి నీలం మధుతో అమ్మవారికి విశేష అభిషేకాన్ని నిర్వహించారు. అలాగే స్థానిక మల్లన్న స్వామి దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



## జిల్లెల ఆదిత్యా రెడ్డిని కలిసిన శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్

**శ్రీరంగాపూర్ మే 7 (జనం సాక్షి)**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దమందడి మండలంలో జరుగుతున్న ప్రచారంలో భాగంగా పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో శ్రీరాంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్ జిల్లెల ఆదిత్యా రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కల్సి శ్రీరంగాపూర్ మండలంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారం గూర్చి చర్చించడం జరిగినది. వారి వెంట శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డ్ మెంబర్ మద్దిలేటి, బహుజన రమేష్‌లు పాల్గొన్నారు.